# Official Spokesperson's response to media queries on Pakistan and the FATF "Grey List"

October 21, 2022

# పాకిస్థాన్ మరియు ఎఫ్ఏటీఎఫ్ "గ్రే లిస్ట్" విషయంలో మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 21, 2022

**పాకిస్థాన్ మరియు ఎఫ్ఏటీఎఫ్ "గ్రే లిస్ట్" విషయంలో మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

"ప్యారిస్‌లో జరిగిన ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) ప్లీనరీకి సంబంధించి పాకిస్థాన్ సంబంధిత వార్తలు మా దృష్టికి వచ్చాయి.

ఆసియా పసిఫిక్ గ్రూప్ యొక్క మనీ లాండరింగ్ నిరోధక (ఏఎంఎల్)/ఉగ్రవాదులకు నిధులు అందకుండా అడ్డుకట్టవేసే (సీఎఫ్‌టీ) వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు మనీ లాండరింగ్‌పై ఆసియా పసిఫిక్ గ్రూప్ (ఏపీజీ)తో కలిసి పనిచేయడాన్ని పాకిస్థాన్ కొనసాగిస్తుందని మేము అర్థం చేసుకున్నాము.

ఎఫ్ఏటీఎఫ్ పరిశీలన ఫలితంగా, ముంబైలోని మొత్తం అంతర్జాతీయ కమ్యూనిటీపై 26/11 ఉగ్రవాద దాడులకు పాల్పడిన వారితో సహా, కరుడుగట్టిన ఉగ్రవాదులపై పాకిస్థాన్ తప్పనిసరిగా కొన్ని చర్యలు చేపట్టాల్సి వచ్చింది.

ప్రపంచ ప్రయోజనాలరీత్యా పాకిస్థాన్ తన అధీనంలో ఉన్న భూభాగాల నుండి వచ్చే ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధులు అందకుండా అడ్డుకట్టవేయడంపై విశ్వసనీయమైన, ధృవీకరించదగిన, తిరుగులేని ఇంకా స్థిరమైన చర్యలను తప్పనిసరిగా చేపట్టడాన్ని కొనసాగించాలని ప్రపంచ దేశాలు స్పష్టంగా చెప్పినట్లయింది."

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 21, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.